

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

September 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 3 | సంచిక : 27 | పేజీలు : 4



## వీసీకి ఆత్మీయ సత్కారం



**ఏయూన్యూస్, సెప్టెంబర్** : ఉపాధ్యా య దినోత్సవం పురస్కరిం ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసా దరెడ్డిని హైకోర్టు న్యాయ మూర్తి బట్టు దేవానంద్ సత్కరించారు. విశాఖ నగ రానికి విచ్చేసిన జస్టిస్ దేవానంద్ ను ఏయూ వీసీ ఆదివారం ప్రభుత్వ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఏయూ న్యాయ కళాశాల పూర్వ విద్యార్థి అయిన జస్టిస్ దేవానందుకు పుష్ప గుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. విశ్వవిద్యాలయం న్యాయ కళా శాల విద్యార్థులు రాష్ట్ర, దేశ అత్యున్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తు లుగా ఉండటం వర్సిటీకి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా వీసీని న్యాయమూర్తి సత్కరించారు. అనంతరం న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. సుమిత్ర, ఆచార్య విజయలక్ష్మిలను సన్మానించారు. ఏయూ హెచ్ఆర్డీసీ కేంద్రం సంచాలకుడు ఆచార్య ఎన్.ఎ.డి పాల్ పాల్గొన్నారు.

## సమిష్టికృషితోనే నాక్‌లో ఉత్తమర్యాంక్

**ఏయూన్యూస్, సెప్టెంబర్:**
సమష్టిగా కృషి చేస్తేనే నాక్ మెరుగైన స్థానం సాధించగలమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాక్ ర్యాకింగ్ను మరింత మెరుగు పరచడానికి అనుస రించాల్సిన విధానాలపై ఆచార్యులకు దిశానిర్దేశం చేశారు. నిరంతరం ప్రగతి చూపితేనే మంచి ర్యాంకు సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. నాక్కు దరఖాస్తు చేసిన నాటి నుంచి కమిటీ పర్యటించే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన విధానాలు, విధులను తెలియజే శారు. విద్యార్థుల్లో విలువలు పెంపొందే దిశగా బోధన సాగాలని సూచించారు. గత ఐదేళ్లలో సాధించిన ప్రగతిని క్రోడీకరిస్తూ నాక్ సూచించిన విధంగా సమగ్ర సమాచారాన్ని అందించాలని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజి స్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజినీరింగ్ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె. భట్టి, ఏయూ నాక్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఆచార్య కె. రాంజీ, ఐక్యూఏసీ సమన్వయకర్త ఆచార్య డి. లలిత భాస్కరి పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఏయూకు 24వ స్థానం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్** : జాతీయ స్థాయి లో విశ్వవిద్యాలయాలకు అందించే నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఎస్ఐఆర్ఎఫ్) ర్యాకింగ్ ఏయూకు విశ్వవి ద్యాలయాల విభాగంలో 24వ ర్యాంక్ లభించిం ది. విద్యా సంస్థల విభాగంలో 48వ ర్యాంక్ వచ్చింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలి చింది. ఫార్మసీ విభాగంలో 30వ ర్యాంకు, ఇంజి నీరింగ్ విభాగంలో 74వ ర్యాంక్ సాధించింది. గత కొంత కాలంగా విశ్వవిద్యాలయంలో ఆచా ర్యుల పదవీ విరమణలు పెరిగిపోవడంతో కింగ్లో ఏయూ స్వల్పంగా వెనుకబడింది. ఇతర విభాగాల్లో వర్సిటీ పూర్తి స్థాయిలో గణనీయమైన ప్రగతి చూపించింది.

### సమష్టిగా పని చేద్దాం..

## విలువైన వ్యవస్థను నిర్మిద్దాం



- ఏయూ వీసీ ప్రసాదరెడ్డి
- నాక్ ర్యాగింగ్ సాధన పై దిశనిర్దేశం



**ఏయూన్యూస్, సెప్టెంబర్** : విశ్వవిద్యాలయాలు.. విజ్ఞాన వీచి కలు ఇక్కడ మంచి పునాది పడితే విలువైన వ్యవ స్థను నిర్మిందగలం.. దీని సాధనకు అధ్యాపకులు. విభాగాల ఉద్యోగులంతా సమష్టిగా పని చేద్దామని ఏయూ వీసీ ఆచార్య పీవీజీవీ ప్రసాదరెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం డీసీఎంఎస్ విభాగ సమావేశ మందిరంలో ఏయూ సైన్స్, ఆర్ట్స్, ఫార్మసీ, న్యాయ కళాశాల ఆచార్యులతో నాక్ ర్యాంకింగ్లో మెరుగైన . స్థానం సాధించడానికి చేపట్టాల్సిన విధానాలపై వీసీ -చర్చించారు. 2023 లో జరిగే నాక్ కమిటీ పర్యటనకు సిద్ధం కావాలని సూచించారు. ఇటీవల కాలంలో శ్రీ నాక్ కమిటీ తమ విధానాలను పూర్తిస్థాయిలో మార్పు చేసిందన్నారు. విద్యార్థులు, తల్లితండ్రుల భావనలు.. వారి అభిప్రాయాలను భాగం చేసింద న్నారు. ఇవన్నీ నాక్ గుర్తింపు అందించడంలో ప్రభావం చూపుతాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఎదురవుతున్న పోటీత స్వాన్ని ఎదుర్కొనే విధంగా ప్రతి విభాగం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ను సాధించే దిశగా ఆచార్యులు కృషి చేయాలన్నారు. ఆచార్యులే విశ్వవిద్యాలయానికి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారన్నారు. వర్సిటీ అనుబంధ కళాశాలలు సైతం నాక్ గుర్తింపు సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఏయూతో అదానీ ఇనిస్టిట్యూట్ ఎంఓయూ



**ఏయూన్యూస్, సెప్టెంబర్** :ఏయూతో అదానీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్(ఏఐఈఆర్) సంస్థ అవగాహన ఒప్పందం. చేసుకుంది. గురువారం వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమం లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సమక్షంలో రిజి స్టార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏఐఈఆర్ డైరెక్టర్ ఆచార్య ఎం. ము రుగానంత్ సంతకాలు చేశారు. రెండు విద్యా సంస్థలు సంయుక్తం గా యూజీ స్థాయిలో బీటెక్ కోర్సును ప్రారంభించేందుకు వీసీ ఆహ్వానించారు. ఈ అవగాహన ఒప్పందం వల్ల భవిష్యత్లో రెండు సంస్థలు విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ రంగాలలో కలిసి పనిచేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఏఐఈఆర్ సంచాలకుడు మురుగానంత్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలను తీర్చిదిద్దడం, నైపుణ్యాభివృద్ధి జరపడానికి అవగా హన ఒప్పందం ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో డీపీఐఐటీ-ఐపీఆరెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఇంక్యు బేషన్ సెంటర్ సీఈవో రవి ఈశ్వరప్పు, రీసెర్చ్ అండ్ డెవలప్మెం ట్ డీన్ ఆచార్య కె.బసవయ్య పాల్గొన్నారు.

## ఏయూ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లో
# డీఎస్ఆర్ఎల్ భాగస్వామ్యం



**ఏయూన్యూస్, సెప్టెంబర్:** ఏయూలో ఏర్పాటవుతున్న ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీతో భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ డీఆర్డీవో భాగస్వామ్యం కానుంది. డీఆర్డీవోకి అనుబం ధంగా పనిచేస్తున్న మైసూరులోని డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబ్ (డీఎస్ఆర్ఎల్) అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కుమార్ సోమవారం వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. ఫుడ్ టెస్టింగ్తో పాటు అనాల సిస్, రీసెర్చ్ సెంటర్ గా దీనిని తీర్చిదిద్దుతామ న్నారు. భవిష్యత్తులో ఆర్గానిక్ ఫుడ్ టెస్టింగ్, గుర్తింపును అందించే దిశగా ఈ కేంద్రం పనిచే స్తుందన్నారు. రూసా నిధులతో ప్రతిష్టాత్మకం గా ఈ ల్యాబ్లను ఏర్పాటు చేయడం జరుగు తోందన్నారు. డీఎస్ఆర్ఎల్ మైసూరు అసోసి యేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. కుమార్ మాట్లా డుతూ పరిశోధకుల భాగస్వామ్యంతో ప్రస్తుత ఫుడ్ టెక్నాలజీని సామాన్యులకు అందుబా లో ఉంచే దిశగా పరిశోధనలు సాగాల న్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.స మత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య కె. బసవయ్య, ఆచార్య ఎన్.కిశోర్ బాబు పాల్గొన్నారు.



## ఆధునికీకరించిన కార్యాలయం ప్రారంభం



**ఏయున్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపా లన భవనంలో ఆధునికీకరించిన వీసీ కార్యాలయ సముదాయాన్ని రెక్టార్ ఆచార్య కె.సమత గురు వారం ప్రారంభించారు. ఇటీవల పరిపాలన భవ నంలోని పాలక మండలి సమావేశ మందిరం, అకడ మిక్ సెనేట్ మందిరం, వీసీ కార్యాలయాలను ఆధునికీకరించే పనులు ప్రారంభించారు. వీసీ కార్యాలయం పనులు పూర్తవడంతో వీసీ ప్రసా దరెడ్డి సమక్షంలో రెక్టార్ ఆచార్య కె. సమత కార్యాల యాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి



**ఏయూన్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం బయోకె మిస్ట్రీ విభాగంలో గురువారం ఆచార్య టి.ఎం. రాధా కృష్ణన్ స్మారకో పన్యాసం నిర్వహించారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐఐఎస్సీ బెంగ ళూరు బయో కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు డి.ఎన్. రావు 'రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్మెంట్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అంశంపై వర్చువల్ విధానంలో ప్రసంగించారు. బయోకెమిస్ట్రీ రంగంలో జరుగు తున్న అభివృద్ధి, నూతన ఆవిష్కరణలను వివరిం చారు. ఆచార్య టి.ఎం. రాధాకృష్ణన్ సైన్స్ కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, బయో కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య పి.సుభాషిణి దేవి, ఆచార్య కె.పి.జె. హేమ లత, ఆచార్య టి.రాఘవరావు, ఆచార్య పి. రాధిక, డాక్టర్ పి. అపరంజి ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా
# ఏపీఐసెట్

**ఏయున్యూస్, సెప్టెంబర్ :**
ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎ.పి.ఐ.సి.ఇ.టి) శు క్రవారం ప్రశాంతంగా జరిగింది. సెట్ కోడ్ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విడు దల చేశారు. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్లో ఉదయం 59. కేంద్రాల్లో, మధ్యాహ్నం 54 కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్ష జరిగింది. ఉదయం 88.81 శాతం, మధ్యాహ్నం 91.23 శాతం చొప్పున హాజరయ్యారని కన్వీనర్ ఆచార్య శశిభూషణరావు తెలిపారు. ఏయూలో జరిగిన సెట్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. శ్రీనివాసరావు, కోర్ కమిటీ సభ్యులు ఆచార్య పార్వతీశ్వరరావు, ఆచార్య భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఐఓసీఎల్ మిశ్రమ సిలిండర్ వితరణ



**ఏయున్యూస్, సెప్టెంబర్ :**
ఇండియన్ ఆయిల్ డే సందర్భంగా ఐఓసిఎల్ విశాఖ ఏరియా ఆఫీస్ అధికార్లు ఆంధ్రాయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ కు నూతనంగా ప్రారంభించిన ఐఓసిఎల్ మిశ్రమ సిలండర్ను అందజేశారు. కార్యక్రమంలో ఐఓసిఎల్ అదికారులైన డివిజనల్ ఎల్పిజి సేల్స్ హెడ్ సోమనాథ్స్, డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్ వెంకటేష్ మూర్తి, డిజిఎం ప్లాంట్ అశోక్ కుమార్, సాహూ, సీనియర్ మేనేజర్ లల్లిత, ఎం. ఉమాదేవి పాల్గొన్నారు.

## నూతన ఉపాధికి మార్గం సుగమం

**ఏయూన్యూస్, సెప్టెంబర్** : రక్షణ రంగాల్లో పనిచేసి పదవీ విర మణ చేసే ఉద్యోగులకు నూతన ఉపాధి మార్గాలను చూపే విధంగా అవసరమైన శిక్షణను ఆంధ్రవిశ్వవి ద్యాలయం అందిస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఏయూ సెం డర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో త్రివిధ దళాల ఉద్యోగులకు నిర్వహిస్తున్న డిప్లమో ఇన్ యోగా ఇన స్ట్రక్టర్ కోర్సును ఆయన ప్రారంభించారు. రక్షణ రం గాల ఉద్యోగులకు అవసరమైన పూర్తిస్థాయి శిక్షణను తాము అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీడీఎస్ సంచాలకులు ఆచార్య కె. నిరంజన్, డాక్టర్ కుమార్ రాజ, డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ పాల్గొన్నారు.



# వైఎస్సార్‌కు ఏయూలో ఘన నివాళి



**ఏయూన్యూస్, సెప్టెంబర్** : ఆంధ్రా యూనివర్సీటీలో వైస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వైస్సార్ వర్ధంతి కార్యక్రమం, ముఖ్యఅతిధిగా ఆంధ్రయూనివర్సిటీ "ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి పాల్గొని వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతీ పేద వానికి విద్య, వైద్యం, గృహం ఉచితంగా అందించిన ఘనత కేవలం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వైస్సార్ మాత్రమే దక్కుతుంది అని నాడు తండ్రి వైస్సార్ పరిపాలనలో పేదబడుగు, బలహీన వర్ణాలకు ఎలా సంక్షేమ పథకాలు అందాయో నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కూడా సంక్షేమ పథకాలకు, వాటి అమలుకు ఆహర్నిశలు కష్టపడుతున్నారని కొనియాడారు. ఆంధ్రా యూనివర్సిటీ సుందరీకరణ, డీసీ ఆచార్య పాల్ ఏర్పాటు చేసిన గ్రీనరీ కార్యక్రమంలో భాగంగా వైస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేఖ్ ఖాదర్ బాబా పండ్ల మొక్కలను బహుకరించారు.

# 3 నుంచి ఆఈట్ కౌన్సెలింగ్

**ఏయూన్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యా లయం ఇంజినీరింగ్ కళాశాలలో సమీకృత ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వ హించిన ఆఈట్ ఫలితాలను బుధవారం ఏయూ వీసీ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తెలంగాణకు చెందిన ఎం.ఎస్.ఎ స్.ఆర్ ప్రద్యుమ్న 74 మార్కులతో ప్రథమ స్థానంలో నిలి చారు. నగరానికి చెందిన ఎల్.ఎల్.పి చక్రవర్తి, పి.ప్రసన్న సాయి శరణ్య, టి.వి.బి.నాయుడు, కె. తనూజ వరసగా మొదటి ఐదు స్థానాల్లో నిలిచారు. ప్రవేశ పరీక్షలో ర్యాం కుల సాధించిన విద్యార్థులకు ఈ నెల 3 నుంచి వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని వీసీ తెలిపారు. ఈ నెల 3, 4వ తేదీల్లో ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, సీఏపీ, పీహెచ్, క్రీడా విభాగాల్లో ప్రత్యేక సీట్లు భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులు ఈ నెల 3 నుంచి 6 వరకు వెబ్లో సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలని, 7-8 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సిన ఉంటుందన్నారు. 11న తొలిదశ సీట్లు కేటాయింపు ఉంటుందని, ప్రవేశాలు పొం దినవారు ఈ నెల 12 నుంచి 14 లోగా ఫీజు చెల్లించాలని సూచించారు. అక్టోబర్ 3 నుంచి తరగతులు ప్రారం భిస్తామని వెల్లడించారు. కంప్యూటర్ సైన్స్, ఈసీఈ, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో 390 సీట్లు భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. సీఎస్ఈ విభాగానికి రూ.2 లక్షలు, ఈసీఈ విభాగానికి రూ 1.75 లక్షలు, మెకా నిక్ ఇంజినీరింగ్కు రూ.1.50 లక్షలు, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులకు రూ.1.25లక్షలు వార్షిక రుసుంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ కోర్సులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ వంటి పథకాలు వర్తించవు.




# ఘనంగా ఏయూలో ఉపాధ్యాయ దినోత్సవం



**ఏయూన్యూస్, సెప్టెంబర్:**
ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విశేష కృషి చేశారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్దనున్న సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఏయూ ఉపకులపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విభిన్న శాఖలుగా వర్సిటీని అభివృద్ధి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు, పి. రాజేంద్ర కర్మార్కర్, వై.రాజేంద్రప్రసాద్, ఎస్.సుమిత్ర, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, డీన్ లు టి. షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, ఎస్. హరనాథ్, పి.ప్రేమానందం, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ కార్నర్ పనులు పరిశీలించిన వీసీ

**ఏయూన్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అమెరికన్ కాన్సులేట్ నూతనంగా ఏర్పాటుచేస్తున్న అమెరికన్ కార్నర్ ఏర్పాటు పనులను ఏయూ వీసీ ఆచ్యా పివిజిడి ప్రసాదరెడ్డి ఇటీవల పరిశీలించారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం మొదటి అంతస్థులో ఏర్పటు చేస్తున్న అమెరికన్ కార్నర్ సముదాయాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అమెరికన్ ఎంబసీ అధికారులు సూచించిన విధంగా దీనిని తీర్చిదిద్దాలని వీసీ సూచించారు. ఇంటీరియర్ డిజైన్, ఇతర సదుపాయలను సత్వరం కల్పించాలని ఆదేశించారు. పనులు పది రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలు జరపాలని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు అమెరికన్ కాన్సులేట్ మీడియా అడ్వయిజర్ మెహమ్మద్ అబ్దుల్ బసిత్, కల్చరల్ ఎఫైర్స్ అడ్వయిజర్ సలీల్ కదిర్, కల్చరల్ ఎఫైర్స్ స్పెషలిస్ట్ జోయి క్రిష్టోఫర్ పాల్గొన్నారు.



## పార్మసీ విద్యార్థినుల హాస్టల్ ప్రారంభం

ఏయూన్యూస్, సెప్టెంబర్:
ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన కొత్త హాస్టల్ భవన సముదాయాన్ని బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ప్రారంభిం చారు. 60 మందికి వసతి కల్పించేలా దీనిని నిర్మిం చామని, రెండో దశలో మరో రెండు అంతస్తులు నిర్మిస్తామని వీసీ తెలిపారు. రెక్టార్ ఆచార్య కె.స మత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, చీఫ్ వార్డెన్ ఎ.కృష్ణమంజరి పవార్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, జేమ్స్ స్టీఫెన్, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంద్రప్రసాద్, యూనివర్సిటీ ఇంజినీర్ శంకరరావు, సీఓస్ఈ మహ్మద్ ఖాన్, ఫార్మశీ కాలేజీ ఆచార్యులు పాల్గొన్నారు.



# నాలెడ్జి హబ్‌గా అమెరికన్ కార్నర్



**ఏయూన్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా ఏర్పాటైన అమె రికన్ కార్నర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈ నెల 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి వర్చువల్ విధానంలో దీనిని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సులేట్ జనరల్ జోయల్ ఫెమెన్, యూఎస్ ఎయిడ్ ఇండియా డైరెక్ట ర్ వీణారెడ్డి, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి పాల్గొంటారు. దేశంలో ఇప్పటి వరకు హైదరాబాద్, అహ్మదాబాద్ లో మాత్రమే అమెరికన్ కార్నర్లు ఉన్నాయి.

### నాలెడ్జ్ హబ్..

అమెరికన్ కార్నర్ నాలెడ్జ్ హబ్ గా పని చేస్తుంది. ఇక్కడ 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల విద్యార్థులు, యువతను ఆధారంగా చేసుకుని విభిన్న కార్యక్రమాలు నిర్వ హిస్తారు. నైపుణ్యాభివృద్ధితోపాటు ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలు పెంపొందించడం, ఎంటర్ప్రెన్యూర్షిప్, వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తారు.

### కమ్యూనిటీ సెంటర్..

అమెరికన్ సంస్కృతి, విలువలపై ఇక్కడ అవగాహన కల్పిస్తారు. వెబినార్ లు నిర్వ హించడం, ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల ప్ర సంగాలు, నిపుణుల ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తారు.

అమెరికా వెళ్లాలని భావించే వి ద్యార్థులకు అవసరమైన ఉచిత కౌన్సెలింగ్, ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తారు. ల్యాప్ టాప్, ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తారు. రాష్ట్రంలోని విద్యార్థులు ఈ అమెరికన్ కార్న ర్తో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంది. వనరులతో సుసంపన్నం చేస్తూ యువత కోసం బుక్ క్లబ్బు, విద్యాసంబంధ సలహాలు, సూచనలు అందించడం, ఫిల్మ్ స్క్రీనింగ్ వంటివి నిర్వహిస్తారు. భారత్, అమెరికాల మధ్య సత్సంబంధాలు, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే వేదికగా దీనిని నిలుపుతారు

# ఏయూ విద్యార్థికి ఎన్ఎస్ఎస్ జాతీయ పురస్కారం



ఏయూన్యూస్, సెప్టెంబర్: ఆంధ్ర విశ్వవిద్యా లయం అర్థశాస్త్ర విభాగం విద్యార్థి ధనియాల సాయి : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) జాతీయ ఉత్తమ వలంటీర్గా ఎంపికయ్యాడు. 2018-20 సంవత్స రానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఈ అవా ర్డుకు సాయి ఒక్కరే ఎంపిక అవ్వడం విశేషం. దేశవ్యాప్తంగా 30 మందికి అవార్డులు ప్రకటించగా.. సాయి ద్వితీయ స్థానం లో నిలిచాడు. ఈ మేరకు కేంద్రయువజన వ్యవహారాలక్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నెల 24న జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా సాయి ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సంద ర్భంగా సాయిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్ర సాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, పీవో వి.ధనరాజు అభినందించారు.

# ప్రశాంతంగా ఎ.పి.ఐసెట్

ఏయున్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎ.పి.ఐ.సి.ఇ.టి) శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. సెట్ కోడ్ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విడు దల చేశారు. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్లో ఉదయం 59. కేంద్రాల్లో, మధ్యాహ్నం 54 కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్ష జరిగింది. ఉదయం 88.81 శాతం, మధ్యాహ్నం 91.23 శాతం చొప్పున హాజరయ్యారని కన్వీనర్ ఆచార్య శశిభూషణరావు తెలిపారు. ఏయూలో జరిగిన సెట్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. శ్రీనివాసరావు, కోర్ కమిటీ సభ్యులు ఆచార్య పార్వతీశ్వరరావు, ఆచార్య భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఏయూలో సోలార్ థర్మల్ పవర్ ప్రాజెక్టు

**ఏయూ న్యూస్, సెప్టెంబరు:** సౌర శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుకునే దిశగా ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలి అడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా విద్యుత్, హీటింగ్, కూలింగ్ను అందించే సోలార్ థర్మల్ పవర్ ' ప్రాజెక్టును ఏయూలో ప్రారంభించనున్నారు. మంగళవారం నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు ఆధ్వర్యంలో అధికారుల బృందం వీసీ ప్రసాద రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా వర్సి టీ విద్యుత్ అవసరాలు తీర్చుతూ హాస్టల్ మెస్ల నిర్వహణకు, ఆడిటోరియంల నిర్వహ ఇక వినియోగించేలా ఏయూలోని మూడు. / ప్రాంతాల్లో సోలార్ థర్మల్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఆ స్ట్రేలియన్ టెక్నాలజీ సహాయంతో ఏకకాలంలో సౌర విద్యుత్, శీతలీకరణ, వంటకు అవసరమైన ఉష్ణాన్ని అందించే దిశగా మూడు విధాలుగాఉపయుక్తమయ్యే విధంగా ఈ ప్రాజెక్టులను ఏయూలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల కేంద్రంగా ఏయూ నిలుస్తుందని, సంప్రదాయ బంధన ఒడిసిపట్టడం వనరులను అవసరమన్నారు. నెడాక్యాప్ చైర్మన్ కేకే రాజు మాట్లాడుతూ. సంప్రదాయ ఇంధన వనరులను పూర్తిస్వా యిలో ఉపయోగించుకుంటూ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ సోలార్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక మంలో రిజిస్ట్రార్ కృష్ణమోహన్, నన్రైజ్ సీఎస్పీ సంస్థ చైర్మన్ దీపక్ గడియా, రెక్టార్ సమత తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కేకే రాజును ప్రసాదరెడ్డి సత్కరించారు. కాగా దీపక్ గడియా ఏయూ మహిళా ఇంజనీ రింగ్ కళాశాల, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ సముదాయం, బీడ్డులోని ఏయూ -కన్వెన్షన్ సెంటర్ వద్ద సౌర విద్యుత్ ఉత్పత్తిని చేపట్టవచ్చునని ప్రాథమికంగా నిర్ణయించారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422